జంతు ప్రపంచం

వన్య ప్రాణులు – పెంపుడు జంతువులు

1. భూమిపై తిరిగే జంతువుల్లో పెద్దది?

జ. ఏనుగు

2. నీటిలో తిరిగేవాటిలో పెద్ద జంతువు?

జ. నీలి తిమింగలం

3. ఎగిరేవాటిలో పెద్ద పక్షి?

జ. రాబందులు

4. కోతి ఆహారపు అలవాటు?

జ. సర్వభక్షణం

5. చీమ, నల్లిలాంటి కీటకాలకు ఉండనివి?

జ. రెక్కలు

6. కప్ప కాలివేళ్ల మధ్య ఉన్న చర్మపు పొర వల్ల ఉపయోగం ?

జ. నీటిలో ఈదడానికి తోడ్పడుతుంది

7. సాలిపురుగు సాలెగూడును ఎందుకు అల్లుతుంది?

జ. నివాసానికి, ఆహారానికి

8. ప్రపంచంలోని పక్షుల్లో అన్నిటికంటే పెద్దది?

జ. ఆస్ట్రిచ్

9. ప్రపంచంలో అతి చిన్న పక్షి?

జ. హమ్మింగ్ బర్డ్

10. శాస్త్రవేత్తలు విమానాలు కనుక్కోవడానికి ఆధారం ?

జ. పక్షులు ఎగిరే విధానం

11. పక్షులు గాలిలో తేలికగా ఎగరడానికి కారణం?

జ. పక్షుల ఎముకలు గుల్లగా ఉండి గాలితో నిండి ఉండి తేలికగా ఉంటాయి

12. సుమారు 8 కి.మీ. దూరంనుంచే వాసనని గ్రహించి ఆహారాన్ని పసికట్టే జీవి?

జ. షార్క్ చేపలు

13. స్పష్టమైన కంటి చూపునకు ఏ పక్షి మంచి ఉదాహరణ?

జ. గద్ద

14. కంటి చూపుతో ఆహారాన్ని గుర్తించే జంతువులు?

జ. కాకి, మేక, ఆవు, కోతి

15. శబ్దతరంగాలను ఉపయోగించి వినడం ద్వారా ఆహారాన్ని సంపాదించే పక్షి?

జ. గబ్బిలం

16. వన్యప్రాణి సంరక్షణ చట్టం (వైల్డ్‌లైఫ్ ఆక్ట్‌ను) ప్రవేశపెట్టిన సంవత్సరం?

జ. 1972

17. అడవికోతి బరువు ?

జ. సుమారు 0.6 కి.గ్రా. నుంచి 0.7 కి.గ్రా. లవరకు

18. అడవి కోతి సంవత్సరానికి పెట్టే గుడ్ల సంఖ్య?

జ. 12–20 గుడ్లు

19. పెంపుడు కోతి 3 నుంచి 5 కిలోల బరువు ఉండి సంవత్సరానికి ఎన్ని గుడ్లు పెడుతుంది?

జ. 300 గుడ్లు

20. ఏ ప్రాణులు వన్య ప్రాణులుగా బతకలేవు?

జ. పట్టు పురుగులు

21. పాశ్చాత్య దేశాల్లో వ్యవసాయ పనులకు ఎక్కువగా ఉపయోగించే జంతువులు?

జ. గుర్రాలు

22. ఆహారోత్పత్తికి, మానవుని కృషికి, ఆధునిక డైరీకి, చక్కని ఉదాహరణ?

జ. ఆవు

23. ఆంధ్రప్రదేశ్‌లో ఏ పరిశ్రమది ప్రముఖ స్థానం?

జ. కోళ్ల పరిశ్రమ

24. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం గుడ్లలో మన రాష్ట్రం ఎన్నో వంతు గుడ్లు ఉత్పత్తి చేస్తోంది?

జ. 5వ వంతు

25. ప్రతిరోజు మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గుడ్ల సంఖ్య?

జ. 1.2 కోట్లు

26. గుడ్లు కోసం మాత్రం పెంచే కోళ్లను ఏమంటారు?

జ. లేయర్స్

27. మాంసం కోసం పెంచే కోళ్లను ఏమంటారు?

జ. బాయిలర్స్

28. పల్లెల్లో పెరిగే కోళ్లనుంచి తక్కువగా మాంసం, గుడ్లు ఉత్పత్తి కావడానికి కారణం?

జ. పురుగులు, గింజలు తిని స్వేచ్ఛగా తిరగడం వల్ల

29. గుడ్ల ఉత్పత్తి త్వరగా ఎక్కువగా జరిగేందుకు ఉపయోగించేవి?

జ. లైట్లు

30. మనదేశంలో మంచి గిరాకీగల కోళ్ల రకాలు?

జ. రోడ్ వెలాండ్, లగ్ హారన్ జాతికోళ్లు

31. అన్ని మేక జాతుల్లోకి ముఖ్యమైన మేకజాతి ?

జ. అంగోరా జాతి

32. మొదటిసారిగా గొర్రెలను అమెరికాలో ప్రవేశపెట్టింది?

జ. కొలంబస్

33. గొర్రెల్లో ప్రాథమిక రోమాలు ఎలా ఉంటాయి?

జ. పొడవుగా, బిరుసుగా , నిటారుగా

34. గొర్రెల్లో ఉన్ని లేదా ఫ్లీస్ రోమాలు ఎలా ఉంటాయి?

జ. పొట్టిగా ఉండి మెత్తగా, పట్టులా కన్పిస్తాయి

35. మేలు రకం ఉన్నికి ప్రసిద్ధిగాంచినది?

జ. మెరినో జాతి, కోరిడేల్ జాతి గొర్రెలు

36. మెరీనా జాతి గొర్రెలు ఏ దేశానికి చెందినవి?

జ. స్పెయిన్

37. కోరిడేల్ జాతి గొర్రెలు ఏ దేశానికి చెందినవి?

జ. న్యూజిలాండ్

38. శ్రేష్టమైన తోలుకు ప్రసిద్ధి గాంచిన గొర్రెజాతి?

జ. మధ్య ఆసియాకు చెందిన కారాకుల్

39. పంది ఏడాదికి ఎన్ని సార్లు ప్రసవిస్తుంది?

జ. 2 లేదా 3 సార్లు

40. ఫోర్క్ అంటే?

జ. పందిమాంసం

41. బెర్క్‌షైర్, యార్క్‌షైర్, లాండ్‌రేస్ జాతులు వేటికి సంబంధించినవి?

జ. మంచి మాంసాన్నిచ్చే పంది జాతులకు

42. ఎన్ని సంవత్సరాలనుంచి పందులను మచ్చిక చేసుకుంటున్నారు?

జ. 8000 సంవత్సరాలు

43. ప్రస్తుతం గుర్రాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు?

జ. వినోద కార్యక్రమాల్లో

44. మచ్చిక చేసిన గుర్రాలకు పూర్వీకులుగా భావించే అడవిజాతి గుర్రాలు?

జ. ప్రిజ్‌వాల్‌స్కి

45. మగ గాడిదకు, ఆడ గుర్రానికి పుట్టిన సంకర సంతానం?

జ. మ్యూల్

46. హిమాలయాల్లో బరువులు మోయడానికి, రక్షక దళం వారు ఎక్కువగా వాడే వంధ్య జీవులు?

జ. మ్యూల్

47. మగ గుర్రానికి, ఆడ గాడిదకు పుట్టిన సంకర సంతానం?

జ. హెన్ని

48. గొర్రెల ద్వితీయ రోమాలను ఏమంటారు?

జ. ఉన్ని లేక ఫ్లీస్

49. ప్రీజ్‌వాల్‌స్కి జాతి అనేది?

జ. మధ్య ఆసియా, రష్యా దేశాల్లో నివసించే అడవి గుర్రం

50. మెరినో జాతి గొర్రెలు దేనికి ప్రసిద్ధి?

జ. ఉన్ని

51. లైవ్‌స్టాక్ అని వేటినంటారు?

జ. పశువులు

52. సంకరజాతి ఆవులు ఎన్ని లీటర్ల పాలు ఇస్తాయి?

జ. 20-30 లీటర్లు

53. కోళ్ల పరిశ్రమ కిందకు వచ్చేవి?

జ. కోళ్లను, బాతులను, టర్కీలను పెంచడం

54. ఆవులను మనదేశంలో మచ్చికచేసిన సంవత్సరం?

జ. సుమారు 6000 సంవత్సరాల క్రితం

55. పూతికాహార పోషణను ప్రదర్శించే జీవులు?

జ. ప్రొటోజువా

56. నీటిలో కరిగిన పదార్థాలను ప్రోటోజువాలు వేటితో పీల్చుకుంటాయి?

జ. తమ శరీర ఉపరితలం ద్వారా

57. క్లిష్టమైన సేంద్రియ అణువులను సరళమైన సేంద్రియ అణువులుగా విడగొట్టేది?

జ. ఎంజైములు

జంతువుల పళ్ల నిర్మాణం- ఆహారపు అలవాట్లు

58. జాంతవ భక్షణ అంటే?

జ. ఆహారాన్ని, జీర్ణరసాల ద్వారా జీర్ణం చేసుకోవడం

59. ఆహారాన్ని సేకరించడానికి మిథ్యాపాదాలను ఉపయోగించే జీవి?

జ. అమీబా

60. ఆహార సేకరణకు హైడ్రా ఉపయోగించేవి?

జ. స్పర్శకాలు

61. నత్తలో వాటి నాలుక మీద వాడిగా ఉండే దంతాలవంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. రాడ్యులా

62. ద్రవరూప ఆహారాన్ని తీసుకునే జీవులు?

జ. తేళ్లు, సాలీళ్లు, ఈగలు, సీతాకోకచిలుక, దోమలు, ఎఫిడ్‌లు, జలగలు

63. పొడవైన గొట్టంగా ఉండే తొండంలో పుష్పాల్లోని మకరందాన్ని పీల్చగల జీవులు?

జ. సీతాకోకచిలుక

64. వానపాము ఆహారం?

జ. కుళ్లిన కర్బన పదార్థాలుండే మట్టి

65. పట్టు పురుగుల ఆహారం?

జ. మల్బరీ ఆకులు

66. ఏకరకభక్షక జీవులకు ఉదాహరణ?

జ. పట్టుపురుగు, గొంగలిపురుగు

67. మగదోమ ఆహారం?

జ. చెట్ల రసాలను పీల్చడం

68. ఆడదోమ ఆహారం?

జ. మనిషి రక్తం

69. సరళమైన జీర్ణవ్యవస్థ కలిగిఉన్న జీవులు?

జ. ప్రొటోజువా

70. చిలుక ఆహారాన్ని తినడానికి ఏ భాగాన్ని ఉపయోగిస్తుంది?

జ. ముక్కుపైభాగం

71. రెండు దవడల మధ్యలో దువ్వెన పళ్ల లాంటి రంధ్రాలుగల జంతువు?

జ. బాతు

72. సన్నగా, పొడుగ్గా సూదిలా ఉండే ముక్కుతో పూలనుంచి మకరందాన్ని పీల్చే జంతువు?

జ. తేనె పిట్ట

73. చెట్ల బెరడులను తొలచి కీటకాలను తినే పక్షి?

జ. వడ్రంగి పిట్ట

74. కణాంతర జీర్ణక్రియ ఏ జీవుల్లో జరుగుతుంది?

జ. ప్రొటోజువా వంటి ఏక కణజీవులు

75. బహుకణజీవుల్లో కణాంతర జీర్ణక్రియ జరిగే భాగం?

జ. లైసోసోము

76. అన్ని బహుకణజీవుల్లో జరిగే జీర్ణక్రియ

జ. కణబాహ్య జీర్ణక్రియ

77. మలకబళనాన్ని ప్రదర్శించే జంతువు?

జ. కుందేలు